# రైతుల సంక్షేమానికి మేనేజ్ కృషి




మహిళా రైతును సన్మానించి నమస్కరిస్తున్న చంద్రశేఖర్

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ధ్యేయంగా జాతీయ వ్యవసాయ విస్తరణ పరిశోధన నిర్వహణ సంస్థ(మేనేజ్) పనిచేస్తోందని ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సంస్థ ఆవరణలో పలువురు రైతులను సన్మానించారు. వ్యవసాయ విస్తరణ విభాగంలో మేనేజ్ చేస్తున్న కృషిని వివరించారు. సిద్దిపేట, ములుగు జిల్లాలకు చెందిన రైతులు బాబుమియా, శ్రీనివాస్‌రెడ్డి, రమ, కవిత తదితరులను సన్మానించారు.

# మేనేజ్‌లో కిసాన్ దివస్



రైతులతో మేనేజ్ ఉన్నతాధికారులు, సిబ్బంది

**రాజేంద్రనగర్, డిసెంబర్ 23(ఆంధ్రజ్యోతి):** రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్ మెంట్ (మేనేజ్)లో శుక్రవారం కిసాన్ దివస్-2022ను నిర్వహించారు. మేనేజ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర నేతృత్వంలో జరిగిన కిసాన్ దివస్‌కు బాబు మియా, శ్రీనివాస్‌రెడ్డి, రమ, కవిత అనే రైతులను ఆహ్వానించి వారి అనుభవాలను తెలుసుకున్నారు. అనంతరం నలుగురు రైతులను మేనేజ్ తరపున సన్మానించారు. వ్యవసాయ విస్తరణ నిపుణులు దేశ సంక్షేమానికి దోహదపడే రైతు సంక్షేమం కోసం పనిచేయాలని డాక్టర్ పి.చంద్రశేఖర అన్నారు. రైతు సేవలో మేనేజ్ నిరంతరం ఉంటుందన్నారు.

APGVB we are with you! ఆంధ్రప్ర
ప్రకటన (క్రమ-శిక్షణ
శ్రీమతి మొదుల్లా ఖ్యాతి సునందా దేవి, అ
వికాస్ బ్యాంక్, తెల్లాపూర్ శాఖ, సంగారెడ్డి
Unauthorised absence లో ఉన్నారు.
చిరునామా అయిన H.No.2-1-12, 4th
Register Post - Acknowledgement
V&DP/2022-23/721/359 తేదీ 12.0
"addressee left without instructions hen
శ్రీమతి మొదుల్లా ఖ్యాతి సునందా దేవి యె
యజమాని సమక్షంలో ఇట్టి ఛార్జ్ షీటున
చేయడము జరిగినది. శ్రీమతి సునందా
సంగారెడ్డిలో పొందే నిమిత్తము అందుబా
కార్యాలయంలో పొందగలరని పత్రికాము
తేది: 23.12.2022